క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

వెలిగండ్ల: మండలంలోని పి.నాగులవరంలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి. సుకుమార్ తెలిపారు. పి.నాగులవరం సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్యసేవలు పొందాలని ఎంపీడీఓ కోరారు.

నేడు పచ్చవలో ఆరోగ్య శిబిరం

జరుగుమల్లి: మండల పరిధిలోని పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత ద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. వైద్య శిబిరంలో స్పెషలిస్టు వైద్యులతోపాటు నేత్ర వైద్యులు పాల్గొంటారని, ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

17న మండల సమావేశం

సీఎస్‌పురం(పామూరు): మండల సర్వసభ్య సమావేశం 17వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

రేపు ముగ్గుల పోటీలు

పామూరు: సంక్రాంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మండలస్థాయి ముగ్గుల పోటీలు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలకు 9490852101, 6300254242 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు



జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ప్రసన్న కాల భైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాల అనంతరం కాల భైరవ స్వామిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో కూష్మాండ దీపారాధన చేశారు. పలువురు భక్తులు హోమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈదుమల్లి శ్రీనివాసరావు, సునీత దంపతులు అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు జి.శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలి



మరపగుంట్లలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

వెలిగండ్ల: ఎన్నికలు స్వేచ్ఛాయుత, సక్రమమైన వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ ఎస్ వాసు అన్నారు. మండలంలోని మరపగుంట్ల, కేఎస్‌పురం, నాగిరెడ్డిపల్లి, చొడవరం, కొట్టాలపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ ఎస్ వాసు, ఎస్సై మహేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్ వాసు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును వినయోగించుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఉంటే తెలియచేయాలని కోరారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలండర్, డైరీలను ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి చేతులమీదుగా గురువారం ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో ఉద్యోగులకు క్యాలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ రామకృష్ణారెడ్డి, లైన్‌మెన్ సుబ్బారెడ్డి, కొండల్‌రావు, జూనియర్ అసిస్టెంట్ మన్సూర్, అసిస్టెంట్ లైన్‌మన్ బాలకృష్ణారెడ్డి, ఎనర్జీ అసిస్టెంట్లు గొంటు హనుమారెడ్డి, కోటిరెడ్డి, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా



వాలీబాల్‌లో తలపడుతున్న సీతారాంపురం, నందనవనం జట్లు



కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న మహిళల జట్టు



టంగుటూరులో కబడ్డీ ఆడుతున్న బాలికలు

పామూరు: ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి ఆటల పోటీలు రెండో రోజు గురువారం ఉత్సాహంగా సాగాయి. మార్కొండాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు జరుగుతుండగా పామూరు ఇండోర్‌స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరుకావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలు క్రీడాకారులు, ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. మార్కొండాపురంలో పోటీలను ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడారు. ఈఓఆర్డీ కేఎస్.శ్రీనివాసరావు, ఎంఈఓ గరికపాటి కరుణకుమారి, పంచాయతీ కార్యదర్శులు, పీడీలు పీడీలు పర్యవేక్షిస్తున్నారు.

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రెండవరోజు గురువారం ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. క్రికెట్ పోటీల్లో మొత్తం 14 జట్లు పాల్గొనగా క్రీకాకారులు ఆటలపోటీల్లో తమ సత్తాచాటారు. పోటీలను తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రావు, ఎంఈఓలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, పీఎస్‌లు రాంప్రసాద్, జి.వాణిలు పర్యవేక్షిస్తున్నారు.

కనిగిరి రూరల్: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా స్థానిక గార్లపేట రోడ్డులోని గ్రౌండ్‌లో గురువారం జరిగిన క్రికెట్ పోటీలను చైర్మన్ గఫార్ ప్రారంభించారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ క్రీడలు యువతలో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో క్రీడాకారులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోటీల్లో నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీను, దాసరి మురళీ కృష్ణా, పీడీలు, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలు జరుగుతున్నాయి. క్రీడాకారులు ఉత్సాహంగా ఎంపీడీఓ, కె.లలిత, ఏఓ క్రిష్ణారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి బ్రహ్మచారి, పీడీ, పీఈటీలు జిలానీ, అరుణ, ,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్ర పోటీలు

టంగుటూరు: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయని ఎంపీడీఓ రత్నజ్యోతి పేర్కొన్నారు. వల్లూరు, టంగుటూరులో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆలకూరపాడు పంచాయతీ కార్యదర్శి సాంబయ్య, పీడీలు వెంకట్రావు, అరుణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగాయి. పురుషుల విభాగంలో పాకల-1 విజేతగా, బింగినపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలను ఎంపీడీఓ షేక్ జమీఉల్లా ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీ కార్యదర్శి షేక్ సుబానీ, పీడీలు సయ్యద్ జంషీర్, కరుణకుమార్, సాయి, మాల్యాద్రి, హజరత్తయ్య పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఎంపీడీఓ రమణమూర్తి క్రీడా సామగ్రిని పీఈటీ కిరణ్‌కుమార్‌కు అందజేశారు. వాలీబాల్ పోటీల్లో పురుషుల విభాగంలో కె.ఉప్పలపాడు జట్టు విజేతగా నిలవగా పెరిదేపి జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మహిళల విభాగంలో కొండపి-1 విజేతగా నిలవగా కొండపి-2 జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు ఎంఈఓ-2 పి.రామారావు తెలిపారు. హెచ్‌ఎం చేజర్ల సుబ్బారావు, పీఈటీలు ఎ.కిరణ్‌కుమార్, కె.ప్రభాకర్, ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జరుగుమల్లి: జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం వాలీబాల్, కబడీ, క్రికెట్ పోటీలను ఎంపీడీఓ జలజాక్షి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం .శ్రీనివాసరావు, ఎల్.శ్రీనివాసరావు, పీడీలు ప్రసాద్, హెప్సీబా, శ్రీనివాసులు, నర్రా కోటేశ్వరరావు, రమేష్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారావు నర్సింగోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మార్కొండాపురంలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు



సీఎస్‌పురంలో ఉత్సాహంగా క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు



కనిగిరిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ అబ్దుల్ గఫార్



టంగుటూరులో వాలీబాల్‌లో మొదటి స్థానంలో నిలిచిన ఆలకూరపాడు జట్టు



సింగరాయకొండ : విజేతలుగా నిలిచిన పాకల-1 పురుషుల జట్టుతో ఎంపీడీఓ జమీఉల్లా



జరుగుమల్లిలో వాలీబాల్ ఆడుతున్న బాలికలు



కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా సామగ్రిని అందజేస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి



కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలో విజేతలుగా నిలిచిన కె.ఉప్పలపాడు జట్టు

పథకాలపై విస్తృత ప్రచారం చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం, పక్కన వేదికపై జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీ

కనిగిరి రూరల్: అధికారులు క్షేత్ర స్థాయిలో పథకాలపై విస్తృత ప్రచారం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చి అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ వివిధ శాఖల్లో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాల గురించి సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు తప్పకుండా సమాచారం ఇవ్వాలన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అధికారులు పథకాలపై ప్రజలకు అవగాహన కల్గించి చైతన్యవంతులను చేయాలన్నారు. ఏపీఎం జీవరత్నం మాట్లాడుతూ నాల్గవ విడత అసరా పథకంపై ఈనెల 17,18 తేదీల్లో అవగాహన కార్యక్రమాలు, 19, 20 తేదీల్లో ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు 21, 22 తేదీల్లో గ్రామ స్థాయి సమావేశం, 23న అసరా లోనింగ్ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. వ్యవసాయాధికారి జోత్స్నాదేవి మాట్లాడుతూ రబీ పంటకు ఈ నెల 30 వరకు ఈ క్రాప్ నమోదు జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో ఏఎంసీ కార్యాలయంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాట్లు చేస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అట్లా రామచంద్రారెడ్డి, నాగేంద్రారెడ్డి, బ్రహ్మరెడ్డి తదితరులు పలు సమస్యలపై మాట్లాడారు. కనిగిరి టు వయా గుడిపాడు మీదుగా విజయవాడ బస్సు ఏర్పాటు చేయాలని, అడ్డరోడ్డు మీదుగా బెంగళూరు బస్సు ఏర్పాటు చేయాలని, సాగర్ నీటి అన్ని గ్రామాలకు సమగ్రంగా సరఫరా చేయాలని, రేషన్ పంపిణీ సక్రమంగా అమలు చేయాలని కోరారు.

గైర్హాజరైన అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై ఎంపీపీ దంతులూరి ప్రకాశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో అన్ని పంచాయతీలు, ప్రాదేశికాల నుంచే ప్రజా ప్రతినిధులు వస్తుంటే.. వారికి బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అధికారులు హాజరు కాకపోవడంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మొత్తం 23 శాఖల్లో 10 శాఖల మండల స్థాయి అధికారులు రాకపోవడంతో వారిపై చర్యలకు కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జున్‌రావు ఎంపీపీ ఆదేశించారు. వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, గాలిబోయిన ధనుంజయ్, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఉద్యానవన శాఖాధికారి అంజలిభాయి, డాక్టర్ షరీఫ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలకు సిద్ధం చేసిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం

కనిగిరి రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత, వైస్ చైర్మన్ పులి శాంతి, దేవకి సత్యావతి తెలిపారు. పోటీల నిర్వహణకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. 12న శక్రవారం ఉదయం 8గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. ముగ్గుల పోటీల అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. ముగ్గుల పోటీలకు సిద్ధం చేసిన ప్రాంగణాన్ని పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండి వాటిని వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె, అరివేముల గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు అంబాల లక్ష్మీదేవి, ఎస్.రాధారుక్మిణమ్మ అధ్యక్షతన గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. అనంతరం గ్యాస్ లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను వారు పంపిణీసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంబాల చినవెంకటరెడ్డి, డాక్టర ఎస్.మురళి, సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, ఎస్.రాధా రుక్మిణమ్మ, ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు, అంబాల శేఖర్‌రెడ్డి, కాకు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

18న సాయిబాబా అఖండజ్యోతి ఉత్సవాలు

పామూరు: పామూరు పాతపోస్టాఫీస్ వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం అఖండజ్యోతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పబ్బతి వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈసందర్భంగా గురువారం ఆలయంలో అఖండజ్యోతి ఉత్సవాల ప్రచార పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కోడిగుంపల నాయబ్‌రసూల్, సరాబు చంద్రమోహన్, నాగి సాయి, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస వేడుకలు



గోదాదేవి అలంకరణలో మహిళలు

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ చెట్టు మహాలక్ష్మమ్మ దేవస్థానంలో గురువారం ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత విశిష్టమైన తిరుప్పావై 27వ పాశురం సందర్భంగా తులసి వనంలో గోదాదేవి, రంగనాయకస్వామిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి 108 గంగాళాలతో క్షీరాన్నంతో నివేదన చేసిన మహిళలు అమ్మవారికి సారె పెట్టారు. అనంతరం గోదాదేవి అలంకరణలో మహిళలు ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్రపై అవగాహన

వెలిగండ్ల: కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాల ప్రయోజనాలను నిర్దేశించిన లబ్ధిదారులకు సమయానుకూలంగా పథకాలను చేరేలా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ టి.సుకుమార్ తెలిపారు. ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు గ్రామ సచివాలయాల పరిధిలో యాత్రలు నిర్వహిస్తామన్నారు. 14న చొడవరం, 15న నాగిరెడ్డిపల్లి, 16న పందువ, 17న పి. ఎన్‌వరం, 18న వెదుళ్లచెరువు, 19న మోటుపల్లి, 20న రామగోపాలపురం, 21న వెలిగండ్ల, 22న గోకులం, 23న బల్లవరం, 24న హుస్సేన్‌పురంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

కృష్ణవేణి పరాంకుశానికి సంక్రాంతి సత్కారం



సంక్రాంతి సత్కారం అందుకుంటున్న కవయిత్రి కృష్ణవేణి పరాంకుశం

టంగుటూరు: ఏలూరు వైఎంహెచ్‌ఏ హాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సాహిత్య సంక్రాంతి సంబరాలు గురువారం నిర్వహించారు. టంగుటూరు మండలం పొందూరు గ్రామానికి చెందిన కవయిత్రి కృష్ణవేణి పరాంకుశం ప్రతిభ కనబరిచి, సంక్రాంతి సత్కారాన్ని సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగొల్లి లక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి



మాట్లాడుతున్న ఎల్‌డీఎం రహీం

కనిగిరి రూరల్: ప్రభుత్వ పథకాలు, రాయితీలను, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలని ఎల్‌డీఎం అబ్దుల్ రహీం అన్నారు. మండలంలోని చాకిరాల పంచాయతీలోని తురకపల్లిలో నాబార్డ్ జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు ఆధ్వర్యంలో జేఎల్‌జీ, ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీడీఎం జి.రవికుమార్ మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో నిర్వహించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు. నైపుణ్యతా శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు రుణాలు ఇస్తామన్నారు. ఏపీఎం జీవరత్నం, సీసీలు, విశ్రాంత శాస్త్రవేత్త డీవీ చంగల్ రావు, ఏలీషా తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలి

● పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి

టంగుటూరు: పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కె.బేబీరాణి సూచించారు. టంగుటూరులో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ.. పశుపోషకులు తమ పశువులకు బీమా చేయించుకోవాలని సూచించారు. సబ్సిడీపై పశు గ్రాసం విత్తనాలు అన్ని పశు వైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కసుకుర్తి సుధీర్‌బాబు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

కనిగిరి రూరల్: మిరప రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని ఉద్యాన శాఖ అధికారి అంజలీభాయి అన్నారు. మండలంలోని మిర్చి తోటలను గురువారం ఆమె పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు చేశారు. మిర్చి పంటలో సూక్ష్మపోషకాల లోపం లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, తెల్ల దోమ నివారణ, నల్లి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. వీఏఏ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఎస్సై ఖాదర్‌బాషా

టంగుటూరు: సంక్రాంతి పండగ రోజుల్లో సంప్రదాయ క్రీడలు అనే పేరుతో పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఖాదర్‌బాషా హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో గురువారం విలేకర్ల సమావేశంలో ఎస్సై మాట్లాడారు. జూదం అనే వ్యసనం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని, అసాంఘిక కార్యకలాపాలు ఉపేక్షించమని, కోడి పందేలు, కోడి కత్తులు తయారీదారులు, పేకాట నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. ప్రజలు సంతోషంగా పండగ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

మానవ అక్రమ రవాణా నివారించాలి

కనిగిరి రూరల్: మానవ అక్రమ రవాణా నివారణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ఇందిరా కాలనీలో మండల న్యాయ సేవాధికా సంస్థ, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ అప్రమత్తతోనే మానవ అక్రమ రవాణకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. వెలిగండ్ల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాతపూడి సురేష్, విశ్రాంత హెచ్‌ఎం బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చక్కా బాలకృష్ణా, సంస్థల ప్రతినిధులు గొరిగే లక్ష్మీ నారాయణ, మంద్రు రమేష్, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.